# గరీబీ హటావో

రచన:
కె. ఓం శివ

ర్సు. నా పర్సు.' దాదాపు అరుస్తున్నట్టుగా అన్నాడు నా ఫ్రెండ్ రమేశ్. 'ఏం పర్సురా?' అన్నాను నేను. 'నా మనీపర్సు, సిటీ బస్ జనరల్ పాస్ కొట్టేశారురా!' దాదాపుగా ఏడుపుమొఖంపెట్టి అన్నాడు. సినిమా టికట్లు దొరక్క తిరిగి వెళ్ళిపోతున్నవారు మావాడివైపు దీనంగా చూచి 'పాపం!' అనుకొని వెళ్ళిపోతున్నారు. 'ఎంత పోయిందిరా?' అన్నాను. 'ఏభై రూపాయలురా! పర్సు పోతే పోయింది. నా జనరల్ బస్సుపాస్ కొట్టేశారుగా! అది వాళ్ళకి ఎలాగు పనికిరాదు. మనకి అయితే కొత్తపాస్ తీసుకోవడానికి రూ. 75/ అవుతుంది. అన్నాడు.

ఆవేళ ఆఫీస్ సెలవుపెట్టి పనిమీద టౌను వచ్చాం. టౌనులో ఉదయాన్న పని అయిపోయింది. మేం అసలు అంతవేగంగా పని అయిపోతుందని అనుకోలేదు. సాయంకాలంవరకు ఉంటుంది అనుకున్నాం. మొత్తంమీద మధ్యాహ్నం హోటల్‌లో భోజనంచేసి, సినిమాకు వెళ్దాం అని నిశ్చయించుకున్నాం. అప్పుడు 'సరస్వతి'లో 'ఖైదీ' ఆడుతుంది. మావాడు చిరంజీవిఫాన్. చిరంజీవి గురించి పొగడుట మొదలుపెట్టాడు అంటే ఇంక ఆవేళకి అది అవ్వదు చిరంజీవి ఫలానా సినిమాలో ఫలానా ఫైట్ బాగా చేసాడు అని, ఫలానా పాటకు స్టెప్స్ చాలా బాగా వేసాడు అని, ఇంక చిరంజీవిలాగ స్టెప్స్ ఎవ్వరు వెయ్యరని, వెయ్యలేరని, ఒకటేమిటి, ఇంక అలాగా పొగడుతునే ఉంటాడు. నాకైతేమట్టుకు సినిమాలు అంటే పెద్ద ఇంట్రస్టు లేదు. చూస్తే ఏదో పాతసినిమాలు, ఖాళీగా ఉన్నవాటికిమాత్రమే వెడతాను. మావాడు ఇక ఆ సినిమాకి వెడదామని పట్టుపట్టాడు. నాకైతేమట్టుకు రద్దీలో సినిమాకి వెళ్ళడం ఇష్టం ఉండదు. అనంగతే మావాడికి చెప్పాను.

'ఒరే! అసలు సినిమావచ్చి వారంకూడా అవలేదు. వైజాగ్‌లో కొత్తసినిమాకి వెళ్ళడం అంత బుద్ధి తక్కువ పని మరొకటి లేదు దానికన్నా 'రేషన్‌'కోసం ఓ రెండు గంటలు నించొని ఉండం సుఖం' అని చెప్పాను. నేను ఎంతచెప్పినా మనవాడు ఒప్పుకోలేదు. 'మరొక సినిమాకి అయితే తను రానని ఖచ్చితంగా చెప్పాడు. ఇక చేసేది ఏమీలేక వాడిని బాధపెట్టడం ఎందుకని ఆ సినిమాకే బయలుదేరివెళ్ళాం. మేం వెళ్ళేసరికే లైను చాంతాడు అంత ఉంది. నామట్టు టికట్లు దొరకతాయని నమ్మకంలేదు. కాని మావాడిని బాధపెట్టడం ఇష్టంలేక 'ఫోర్ ఫిఫ్టీ' లైనులో నిలుచున్నాను. టికట్లు ఇవ్వడం మొదలు పెట్టారు. ఉన్నట్టుండి ఒక్కసారిగా తోపులాట మొదలైంది. ఆ తోపులాటలో గోడకి దావు అయ్యాడు. వాడిముందు నించున్న నాకుమట్టుకు ఏమి అవలేదు! తరువాత కొద్దిసేపటికి టికట్లు అయిపోయాయి. మావాడు నావైపు నీరసంగా చూసాడు. రుమాలుకోసం జేబులో చెయ్యిపెట్టి 'పర్సు, నా పర్సు' అని అరిచాడు.

* * *

ఇంతలో ఒకతను 'సార్ ఇది మీదే అనుకుంటాను చూడండి. ఇక్కడ దొరికింది. దీనిలో మీఫోటోకూడా ఉంది' అన్నాడు. మావాడు 'ఆ! ఇది నాది. నా బస్సుపాస్' అన్నాడు ఆనందంగా' నేను అతన్ని పరిశీలంగా చూసాను. మొఖంచూస్తే చదువుకున్నవాడిలాగే ఉన్నాడు. 'మరి నా పర్సుకూడా దొరికిందా?' మావాడు ఆత్రుతగా అడిగాడు.

'లేదుసార్, ఇదే దొరికింది. ఎవడో పర్సుకొట్టేసి, ఇది పనికిరాదని పారేసి ఉంటాడు' అన్నాడు అతను. అతడిని చూస్తే నమ్మ బుద్ధివేస్తుంది. 'ఒకవేళ అతనే పర్సుకూడా

---

(7-వ పేజి తరువాయి)

పడిపోయి, దేవతాస్వరూపం పొందినామని చెప్పిరి. తమ పేరు 'రామచంద్రమ్మ' అని తమను ఆరాధించుకోమని చెప్పారు. కానీ, ఆ బ్రాహ్మణుడు బీదవాడగుటచే తనమాట నమ్మరని, గ్రామస్తులకు గ్రామపెద్దలకు చెప్పుమని కోరగా ఆప్రకారం గ్రామపెద్దలకు ఆ దేవతలు చెప్పారు. గ్రామపెద్దలు కలలో చెప్పినప్రకారం, వీరన్నకొండవెనుక పురి పాకవేసి, ఆ నూతిలో దొరికిన రాతివిగ్రహాలకు పూజ చేశారు.

ఈ అమ్మవారి ప్రస్తుతం గుడిని 80 సంవత్సరముల క్రిందట కాకినాడలో వ్యాపారస్తులు దేవరపల్లి సూర్యనారాయణగారు కట్టించి, దీనికోరూపాన్ని, అమ్మవారి విగ్రహ నిర్మాణాన్ని తయారు చేయించారు. ఈ అమ్మవారికి, యలమంచిలిగ్రామములో పెంజరువు ఆయకట్టవద్ద 3 ఎకరముల పల్లపుభూమి ఉన్నది. దీనిలవన సంవత్సరమునకు 1710 రూపాయలు ఆదాయం వస్తున్నది. ఈ ఆలయమునకు ముగ్గురు శాశ్వత ట్రస్టీలు. ఆడారి అప్పలనాయుడు, కోరిమిల్లి సుబ్బారావు. రాలి మాతరాజు.

తీసివుంటే బస్సుపాస్ ఇవ్వవలసిన అవసరం ఏమిటి? దానిని ఎక్కడో పారవేయవచ్చుగా! అయినా నాకు ఎందుకో అతనిమీద అనుమానం కలుగుతుంది. 'ఎంత పోయిందిసార్!' అడిగాడు అతను. దానికి వాడు 'ఏభై' అన్నాడు.

అతను ఇబ్బందిగా మొఖంపెట్టి 'అయ్యో!' అని అస్పష్టంగా గొణిగాడు. అతను 'మరి వస్తానుసార్' అనిచెప్పి వెళ్ళిపోయాడు. మావాడు పైకి వస్తే ఏభై వందకన్న ఎక్కువ లేదు. కాబట్టి సరిపోయింది. లేకపోతే ఎంత పోయిఉండేదో. మావాడు 'మంచివాడిలాగ ఉన్నాడురా! నా బస్సుపాస్ దొరికిందని యిచ్చాడు' అన్నాడు. నేను 'ఒరే! అతన్నిచూస్తే నాకు ఏదో అనుమానం కలుగుతుంది. మనకి ఎలాగు పనిలేదుకదా! అతనికి తెలీకుండా అనుసరిద్దాం రా!' అని నెమ్మదిగా అతనిని అనుసరించ సాగాం.

అతను చాలా సందులోకితిరిగి చివరకు ఒక వీధికి వెళ్ళాడు. అక్కడ కూర్చొన్న వేరొక యువకుడినిచూసి, 'ఎంత ఉన్నాయిరా!' అన్నాడు.

'వ్ప, ఏభై రూపాయిలేరా! ఇంకొక్క పదిరూపాయిలు ఉన్నా బాగున్ను' అన్నాడు. మేం యిది అంతా ఒక కిల్లీ కొట్టుదగ్గర నిల్చొని సిగరెట్టుకాలుస్తూ చూస్తున్నాం. మావాడు 'ఒరే! వీడు అమాయకుడు అనుకున్నాం, కాదు, అసాధ్యుడులాగ ఉన్నాడురా!' అన్నాడు. మేం ఇలాగా మాట్లాడుకుంటున్నాం. వాళ్ళుమట్టుకు వాళ్ళు మాట్లాడుకొని కదలడం చూసి వెనక మేం బయలుదేరాం. నాకుమట్టుకు మంచి కోపంగా ఉంది. వేగంగావెళ్ళి బెల్టు పట్టుకొని రోడ్డుమీద రెండు తగిలించాలి అనిపించి వేగంగా కదిలాను. ఇంతలో వాళ్ళు ఓ కమ్మరింటిలోకి దూరారు. నేను, మావాడుకూడా కొద్దిసేపు వాళ్ళు బయటకు వస్తారు అని నిరీక్షించాం. ఇక లాభం లేదని ఒక నిర్ణయానికి వచ్చినట్టుగా మేంకూడా ఆ యింటిలోనికి దూరాం. అక్కడ వాతావరణం చూచి నాకు ముఖం తిరిగినంతపని అయింది. దేశంలోవున్న దరిద్రం అంతా ఆ యింటిలోనే కుప్పపోసినట్టుగా ఉంది. నన్నుచూచి మొదటివాడు టకీమని లేచి నిలబడ్డాడు. నేను 'కూర్చోమన్నట్టు' సైగచేసాను, అక్కడ ఒక కుక్కిమంచంమీద ఒక 40 సంవత్సరాల స్త్రీ పడుకొని వుంది. జబ్బు చేయటంవలన కాబోలు, శరీరం అంతా ముడతలు


ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్ వెల్



## - జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతి ప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళు అందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనో బ్లాకు, జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును. ½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

వివరములకు

Grams : "NAIDUBROS" Phone : Office : 24997 Works : 22757

**THE EL-P-EM INDUSTRIALS**

393, Mettupalaym Road, (P.B. No. 1053) COIMBATORE-641 002.

**SALES BRANCHES :-**

**112, Zeera, Secunderabad - 3.**

**13/85, Jayachamarajendra Road, Bangalore - 2.**

**10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.**

షధి చిక్కి శల్యమైనట్టుగా వుంది, ఆమె సన్నగా మూలుగుతుంది. ఎవరికైనా అలాంటిస్థితి రాకూడదని కోరుకుంటారు. ఆ మంచం క్రింద అవిటికుర్రాడు కూర్చొన్నాడు. మేం వెళ్ళేసరికి మొదటివాడు తల్లికి మందు తాగిస్తున్నాడు. అతనికళ్ళలో నీరు తిరుగుతుంది. కొద్దిసేపుపోయాక అతనిని పైకి రమ్మన్నాను. అతను భయపడుతూ పైకి వచ్చాడు. అతనివెనుక రెండోవాడుకూడా వచ్చాడు. పైకి వచ్చాక 'ఆమె ఎవరు?' అని అడిగాను. దానికి అతను 'ఆమె మా అమ్మ, ఆ అవిటికుర్రాడు మా తమ్ముడు' అని అతనికథ చెప్పసాగాడు.

* * *

రామయ్యగారు ఒక ఎలిమెంటరీ స్కూలుమేష్టారు, అతనికి పెద్దలు మిగిల్చియిచ్చిన ఆస్తి ఏమీ లేదు. వచ్చిన జీతంరాళ్ళతోనే పెళ్ళాం బిడ్డలను పోషిస్తున్నారు. అతనికి ఇద్దరు సంతానం. అందులో రెండవవాడు అవిటివాడు. వాడు పుట్టిన రెండేళ్ళకే ఆయన గుటుక్కుమన్నాడు. అప్పటికే మొదటి అబ్బాయి ఐదవతరగతి చదువుతున్నాడు. అప్పటినుండి ఆ యింటిలోను, ఈ యింటిలోను నాలుగు పాచిపనులుచేసి, అంట్లు తోమి వచ్చినడబ్బుతో మొదటి వాడిని పదివరకు చదివించి, జబ్బుతో మంచం ఎక్కింది. అప్పటినుండి ఆ యింటిని మొదటివాడైన మహేశ్ మోస్తున్నాడు. అతను ఎన్నో ఉద్యోగప్రయత్నాలు చేశాడు, కాని అతను (ఎస్. సి.) అవ్వడంవలన ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. చివరికి రోజువారీ కూలిమీద పనిచేసి వచ్చిన డబ్బుతో రోజులు గడుపుతున్నాడు. అప్పటినుండి యిప్పటి వరకు వాళ్ళ అమ్మ జబ్బుతోనే పడివుంది. నిన్న మరీ సీరియస్ అయితే ఎలాగోలాగ ఆ వీధి డాక్టరుని యింటికి రప్పించి, టెస్టు చేయించాడు. అతడు వచ్చినందుకు యిరవై తీసుకొని మందులు రాసియిచ్చారు. ఆ మందులు 24 గంటలలో యివ్వకపోతే ఆమె బ్రతకదని చెప్పాడు. మహేష్‌దగ్గర మందులు కొనడానికి డబ్బులు లేవు. అతను చివరికి అతని స్నేహితుని అర్థించాడు, అతనుకూడా యితనులాగే నిరుపేద. చివరకు గత్యంతరంలేక లాండ్రీ నుండి బట్టలు అద్దెకు తెచ్చుకొని సినిమా హాలులో మావాడి పర్సు కొట్టేశాడు. పర్సును మహేష్ ఫ్రెండుకి యిచ్చి, బస్సు పాస్ మనకి ఎందుకు మనం చేసింది వెధవపని, ఈ పాస్ ఇచ్చేసి కొద్దిగైనా పాపం కడిగేసుకుందాం అనుకొని ఆ పాస్ తెచ్చి మావాడి కిచ్చేవాడు.

* * *

'నేను చేసింది తప్పేసార్. కాని మా అమ్మ పరిస్థితి చూచి నేను ఆ పనిచేయక తప్పలేదు సార్' నాకు మావాడికి ఒక్కసారి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అతనిని మావెంట బెట్టుకొని మెడికల్ షాపుకెళ్ళి మందులు కొనియిచ్చాము. పదిరూపాయలు నా దగ్గరివి పడ్డాయి. అయినా నా కెందుకో తృప్తిగా ఉంది. మెడికల్‌షాపునుండి బస్సుస్టాప్‌కు వెడుతుంటే మన ప్రియతమనేత స్లోగన్ 'గరీబీ హటావో' అని గోడమీద కనిపించింది.




మా ప్రత్యేక తయారింపులు!!

* డి. ఆర్. ఫైన్ * మూసర్
* బజాజ్ ఫైన్ * ఐలెట్
* కూల్ టెక్స్ * కాపిటల్
* సంగమ్ ఇంటర్‌లాక్ * ఓవిన్
* టిప్‌టాప్ * కింగ్ కాంగ్
* స్కైరాజ్ * రాకెట్

ఇవికాక * జెట్టీలు * లండన్ * సిమిత * బాబి అన్నిరకాల కలర్ షర్టులు మరియు ఫాన్సీరకాలు అన్ని ప్రముఖ బట్టల షాపులోనూ దొరుకును.

**BAJAJ KNITTERS - Lakshminagar - Tirupur - 638 602.**